RAPID LEARNING METHOD

PSBH



# ఎన్ఆర్ పద్ధతి
# తెలుగు వాచకం

(వారంలో తెలుగు)

నెల్లూరు నరసింహారావు

ఎన్ఆర్ పద్ధతి

# తెలుగు వాచకం

(వారంలో తెలుగు)

నెల్లూరు నరసింహారావు

PSBH ప్రజాశక్తి బుక్‌హౌస్

ఎమ్‌హెచ్ భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి కళ్యాణ మండపం దగ్గర

హైదరాబాద్-20. ఫోన్ : 27660013

ప్రచురణ సంఖ్య :1336

ప్రథమ ముద్రణ : అక్టోబర్, 2014

**వెల : ₹ 200/-**

టైటిల్ : శ్రీరాం కారంకి

**ప్రతులకు**

PSBH

**ప్రజాశక్తి బుక్‌హౌస్**

27-1-54, ఏలూరు రోడ్, గవర్నర్‌పేట,

విజయవాడ -2, ఫోన్ : 0866 -577533,

**బ్రాంచీలు**

హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, ఖమ్మం,

హన్మకొండ, నల్గొండ, గుంటూరు, ఒంగోలు, కరీంనగర్

**ముద్రణ**

ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాద్

**website : www.psbh.in**

**For downloading Teaching Method & Songs in Audio Visit :**

https://soundcloud.com/narasimha-rao-nellore/01-vaaramlo-chadhuuvu1

**978-93-84162-34-4**

105921

# ముందుమాట

**కోట్లాది ప్రజలు అజ్ఞానంలో మగ్గుతున్నంతకాలం వారి మూలాన విద్యావంతులై వారిని పట్టించుకోని ప్రతి ఒక్కరినీ నేను దేశద్రోహిగా భావిస్తాను**

**- స్వామి వివేకానంద**

21వ శతాబ్దంలోకి భారతదేశం సంపూర్ణ అక్షరాస్యతతో అడుగుపెట్టాలనే ఆశ అడియాసే అయింది. అత్యధిక జనాభా కలిగిన తొమ్మిది దేశాల నాయకులు 1993వ సంవత్సరం డిసెంబరు16న కొత్త ఢిల్లీలో సమావేశమయి '2000వ సంవత్సరంకల్లా అందరికీ విద్యనందిస్తాం' అని ప్రతిజ్ఞ చేశారు! ఈ ప్రతిజ్ఞ నెరవేరటం కోసం 'విద్య'ని ప్రాధాన్యతా రంగంగా గుర్తించాలనీ, పాఠశాల విద్యకి చేసే కేటాయింపుల్లో గణనీయమైన పెంపుదల ఉంటుందనీ, యుద్ధ ప్రాతిపదికన ఆడ పిల్లలకు చదువు చెప్పించాలనీ తీర్మానించారు.

సార్వత్రిక విద్యకు సంబంధించి మన దేశంలో వాస్తవ పరిస్థితి అత్యంత దయనీయంగా ఉన్నది. సాక్షరత సాధించటంలో చాలా దేశాలు 10సంవత్సరాలలో సాధించినది భారత దేశం 65 సంవత్సరాలలో కూడా సాధించ లేకపోయింది. సార్వత్రిక విద్య కోసం ప్రభుత్వాలు కేటాయించే నిధులు అరకొరగా ఉంటున్నాయి. ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్తల అంచనాల ప్రకారం స్థూల జాతీయోత్పత్తిలో సార్వత్రిక విద్య కోసం కనీసం 6శాతం ఖర్చుచేయాలి. మధ్యతరగతికి వివిధ రూపాల్లో ఇస్తున్న రాయితీలలో కొంత ఈ కార్యక్రమానికి తరలించటం ద్వారా ప్రస్తుతం 3-4శాతంగా ఉన్న కేటాయింపులను 6శాతం చేయటం అంత కష్టం కాదు. పూర్తి స్థాయి ఆర్థికాభివృద్ధి సాధిస్తేనే సామాజికాభివృద్ధి సాధ్యమనే అభిప్రాయం సరియైనదికాదని కేరళ, హిమాచల్, త్రిపుర రాష్ట్రాల అనుభవం చెబుతున్నది. ఈ రాష్ట్రాలు ఆర్థికంగా వెనుకబడినవైనప్పటికీ సంపూర్ణ సాక్షరతను సాధించటంలో అగ్రభాగాన ఉన్నాయి. అభివృద్ధికి, అక్షరాస్యతకు స్పష్టమైన సంబంధం ఉన్నది. మన దేశంలోని అన్ని రాష్ట్రాలలోకెల్లా కేరళలో మానవాభివృద్ధి సూచికలు ఉన్నతంగా ఉండటానికి ఏకైక కారణం ఆ రాష్ట్రంలోని సాక్షరతా స్థాయి అని చెప్పక తప్పదు. దీనిని బట్టి నిరక్షరాస్యతను అధిగమించవలసిన ఆవశ్యకత ఎంత ఉందో తెలుస్తుంది. అతి తక్కువ ఖర్చుతో, అతి తక్కువ కాలంలో సంపూర్ణ అక్షరాస్యతను సాధించవలసిన ఆవశ్యకత ఎంతో ఉన్నది.

'తెలుగు మాట్లాడగలిగే వారికి కేవలం ఏడు రోజుల్లో తెలుగు చదవటం వచ్చేలా చేయవచ్చు' అని ముందుగా చెప్పింది అమెరికాలో స్థిరపడినప్పటికీ తెలుగు భాషను నేర్పేందుకు కృషిచేసిన ఆచార్య గోటేటి బాలకృష్ణమూర్తి. ఆయన వ్రాసిన 'ఏడు రోజుల్లో తెలుగు'ను ఖమ్మం జిల్లా కలెక్టరు శ్రీ ఎ. గిరిధర్ సహకారంతో జిల్లా సాక్షరతా సమితి కార్యదర్శి శ్రీమతి కాట్రగడ్డ లీలావతి ఆచరణలోకి తీసుకొచ్చారు.

ఆచార్య గోటేటి బాలకృష్ణమూర్తి సారూప్యత ఉన్న అక్షరాలను(ఉదాహరణకు : ప వ న స) పరిచయం చేయటం ద్వారా అత్యంత త్వరగా చదివేటట్లు చేయవచ్చునని భావించారు. దీనిలో ఒక అసౌకర్యం ఉన్నది. అదేమంటే అక్షరాల

మధ్య సారూప్యత ఉన్నా వాటి శబ్దాలు లయబద్ధంగా ఉండటం లేదు. లయ బద్ధంగా ఉండకపోతే అక్షరూపంలో ఉండే శబ్దాలను గుర్తుంచుకోవటం కష్టం. ఆ పరిస్థితిలో అక్షరాలను లయబద్ధంగా తిరగ రాయవలసిన అవసరాన్ని నేను గుర్తించాను. అయితే అలాచేయటానికి చాలా కృషి అవసరమైంది. ఆ దశలో పొట్లూరి వెంకటేశ్వర రావు, కటుకోర్వుల ఆనందాచారిలతో అనేక రోజులపాటు జరిపిన చర్చలు చాలా ఉపయోగపడ్డాయి. అంతిమంగా సరిగమ పదన లతోనూ, వ్యాకరణ శాస్త్రం గుర్తించిన పరుష, సరళాక్షరాలతోనూ లయను జనింపజేయవచ్చు అని గుర్తించాను. ఆ తరువాత మొత్తం అక్షర మాలను లయ బద్ధంగా, తార్కికంగా వేరే వరుసలో రాశాను.

లయ ప్రాతిపదికన తార్కికంగా తయారు చేసిన పద్ధతిని రూపొందించిన తరువాత దానిని ప్రప్రథమంగా మణుగూరులో విజయవంతంగా ఆచరణలోకి తీసుకొచ్చిన మిత్రుడు సాధు లక్ష్మణ రావుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. గత 10-15సంవత్సరాల కాలంలో ఈ వాచకాన్ని ఆచరణలోకి తేవటానికి ఎందరో మిత్రులు, అధికారులు, తమ సహాయ సహకారాలనందించారు. వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు. వీరిలో కొందరిని ఈ సందర్భంగా గుర్తుచేసుకోవటం నా కర్తవ్యంగా భావిస్తున్నాను. ముందుగా పొట్లూరి వెంకటేశ్వర రావు, ఆనందాచారి, అద్దంకి కృష్ణ ప్రసాద్‌లు ఆది నుంచి ఇప్పటిదాకా నా వెన్నంటే ఉన్నారు. కొత్తగూడెం రేడియోలో అద్దంకి కృష్ణ ప్రసాద్ ఈ పద్ధతి గురించి ఇచ్చిన ఉపన్యాసం ఇప్పటికీ గుర్తుంది. సాధు లక్ష్మణ రావు, కాట్రగడ్డ లీలావతి, నాగేశ్వర రావు, శోభన్‌ల సహకారం మరువలేనిది. అక్షరాస్యతా ఉద్యమంలో గాడిచర్ల హరిసర్వోత్తమరావు కృషిని గురించి నాకు తెలిపినందుకు వి.బాలసుబ్రహ్మణ్యం గారికి, అలాగే బోధనా పద్ధతి ఆడియోను తయారు చేయడంలో సహకరించిన కృష్ణమాచారి, లక్ష్మి, రౌతురవి లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు.

అలానే అధికారులలో ముందుగా ఈ పద్ధతిని ఆచరణలోకి తీసుకువచ్చేందుకు సహకరించిన ఖమ్మం కలెక్టర్ ఎ.గిరిధర్, ఐఏఎస్ ని మరువలేను. అలాగే అప్పటి డిఆర్‌డిఏ ప్రోజెక్ట్ డైరెక్టర్ రఘునందన్ రావు అందజేసిన సహకారం ఇంకా గుర్తుంది. ఆ తరువాత సింగరేణి కాలరీస్ సి ఎమ్ డి ఎపివిన్ శర్మ, ఐఏఎస్, ఆయనను పరిచయం చేసిన రాధా రుక్మిణికి కృతజ్ఞతలు. అలాగే సింగరేణి కాలరీస్, మరో సి ఎమ్ డి నరసింగరావు, ఐఏఎస్ వరంగల్ జిల్లా భూపాల పల్లిలో ఈ పద్ధతిని ఆచరణలోపెట్టటానికి అవకాశమిచ్చినందుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఆదిలాబాద్ వరంగల్ జిల్లాలలో ఈ పద్ధతిని ఆచరణలోకి తీసుకొచ్చిన సింగరేణి కాలరీస్ అధికారులందరికీ కృతజ్ఞతలు. ప్రస్తుతం ఈ పద్ధతిని ఆచరించి పిల్లలకు తెలుగు నేర్పించటానికి తమ సహకారాన్ని అందజేస్తున్న మిత్రులు అమన్ వేదిక నిర్వాహకులు అనురాధ, విమల, యామిని, యాదయ్యలకు, కేరింగ్ సిటిజన్ కలెక్టివ్ నిర్వాహకులు సజయ, ఆశాలతలకు, ఆ సంస్థలలో పనిచేస్తున్న అనేక మంది ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అలాగే అలసట ఎరుగని ఓర్పుతో నన్ను భరించగలుగుతున్నందుకు ఆశా, నిఖిల్, ధ్రితిన్‌లను ఈ సందర్భంగా గుర్తుచేసుకోదలిచాను.

గత అనుభవాల ఆధారంగా ఈ పుస్తకాన్ని రివైజ్ చేసి, పునఃముద్రించటానికి చాలా మంది మిత్రులు సహకరించారు. వీరిలో ముఖ్యంగా ప్రజాశక్తి జిఎమ్ లక్ష్మయ్యకు, అసిస్టెంట్ ఎడిటర్ వరప్రసాద్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. సింహాద్రి శిరీష, సింహాద్రి సరోజిని, డిటిపి ఆపరేటర్లు షేక్ కరీం, విష్ణు వర్ధని అనేక రకాలుగా సహకరించిన చాలామంది మిత్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఈ గ్రంథంలోని అక్షర దోషాలను సరిదిద్దిన మోతుకూరి నరహరిగారికి కృతజ్ఞతలు.

**- నెల్లూరు నరసింహారావు**

# 1వ అంశం

**ఉపాధ్యాయుడు చేయవలసిన పని :** ఈ క్రింది నాలుగు అక్షరాలను బోర్డుపై వ్రాయండి. ఒక్కొక్క విద్యార్థిని లేపి అతనికి ఆసక్తి ఉన్న అక్షరాన్ని చూపించమనండి. తరువాత ఆ అక్షరాన్ని పలకండి. ఆ విద్యార్థితో పలికించండి. అలాగే మిగిలిన అందరితో పలికించండి. అదేవిధంగా మిగిలిన అన్ని అక్షరాలు విద్యార్థులందరితో మార్చి మార్చి అడిగి చెప్పించండి.

# స ర గ మ

ఇద్దరిద్దరు జంటలుగా కూర్చొని ఈ క్రింద గడులలో క్రమం మార్చి ఇచ్చిన అక్షరాలను చదవాలి. అలా అక్షరాలను బాగా గుర్తు పట్టగలిగేవరకు చెయ్యాలి.

మీకు అందుబాటులో ఉన్న దిన పత్రిక గానీ, వార పత్రిక గానీ మరే ఇతర చదవదగిన పుస్తకమైనా తీసుకుని అక్షరాలను గుర్తుపట్టండి. తరువాత దశలలో పదాలను, వాక్యాలను పైకి చదువుతూ అండర్‌లైన్ చేయండి.

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ర | స | మ | గ | ర | గ | మ | స | ర | మ | | |
| స | మ | గ | ర | గ | మ | స | ర | మ | స | | |

ఇప్పటి వరకు నేర్చుకున్న అక్షరాలతో విద్యార్థులు తమకు తెలిసిన పదాలను చెప్పాలి. ఉపాధ్యాయుడు విద్యార్థుల సామాజిక, సాంస్కృతిక నేపథ్యాన్ని అనుసరించి ఈ అక్షరాలతో ఉండే పదాలను ముందుగా రాసిపెట్టుకోవాలి. విద్యార్థులు చెప్పటానికి ఇబ్బంది పడుతున్నప్పుడు ఆ పదాలను అధ్యాపకుడు విద్యార్థులకు గుర్తు చేయవచ్చు.

**సూచన : వీలున్న చోట 'ం' ను ఉపయోగించి పదాలు తయారు చేయండి.**

**ఉదాహరణకు....**

| | | | | | |
|---|---|---|---|---|---|
| సరం | సగం | సమం | సంగమం | సమరం | |
| రసం | రంగం | రమ | | | |
| గస | గర గర | గమ | | | |
| మస | మర | మగ | | | |

# 2వ అంశం

**ఉపాధ్యాయుడు చేయవలసిన పని :** ఈ క్రింది నాలుగు అక్షరాలను బోర్డుపై వ్రాయండి. ఒక్కొక్క విద్యార్థిని లేపి అతనికి ఆసక్తి ఉన్న అక్షరాన్ని చూపించమనండి. తరువాత ఆ అక్షరాన్ని పలకండి. ఆ విద్యార్థితో పలికించండి. అలాగే మిగిలిన అందరితో పలికించండి. అదేవిధంగా మిగిలిన అన్ని అక్షరాలు విద్యార్థులందరితో మార్చి మార్చి అడిగి చెప్పించండి. అలాగే ఈ అక్షరాల (అచ్చు) గుర్తులను నేర్పించండి.

## అచ్చులు + అచ్చు గుర్తులు

# అ ా (తలకట్టు) ఆ ా (దీర్ఘం) ఇ ి (గుడి) ఈ ీ (గుడిదీర్ఘం)

ఇద్దరిద్దరు జంటలుగా కూర్చొని ఈ క్రింద గడులలో క్రమం మార్చి ఇచ్చిన అక్షరాలను చదవాలి. అలా అక్షరాలను బాగా గుర్తు పట్టగలిగేవరకు చెయ్యాలి.

మీకు అందుబాటులో ఉన్న దిన పత్రిక గానీ, వార పత్రిక గానీ మరే ఇతర చదవదగిన పుస్తకమైనా తీసుకుని అక్షరాలను గుర్తుపట్టండి. తరువాత దశలలో పదాలను, వాక్యాలను పైకి చదువుతూ అండర్‌లైన్ చేయండి..

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఈ | అ | ఇ | ఆ | అ | ఈ | ఇ | ఆ | అ | ఈ | | |
| ఇ | ఆ | ఈ | అ | ఆ | ఇ | ఈ | అ | ఆ | ఇ | | |

ఇప్పటి వరకు నేర్చుకున్న అక్షరాలతో విద్యార్థులు తమకు తెలిసిన పదాలను చెప్పాలి. ఉపాధ్యాయుడు విద్యార్థుల సామాజిక, సాంస్క ృతిక నేపథ్యాన్ని అనుసరించి ఈ అక్షరాలతో ఉండే పదాలను ముందుగా రాసిపెట్టుకోవాలి. విద్యార్థులు చెప్పటానికి ఇబ్బంది పడుతున్నప్పుడు ఆ పదాలను అధ్యాపకుడు విద్యార్థులకు గుర్తు చేయవచ్చు.

**సూచన : వీలున్న చోట 'ం' ను ఉపయోగించి పదాలు తయారు చేయండి.**
**ఉదాహరణకు....**

| | | | | | |
|---|---|---|---|---|---|
| అర | అంగం | అమరం | అసమం | | |
| ఆగం | ఆగమం | | | | |
| ఇర | ఇగం | | | | |
| ఈగ | ఈరం | ఈరసం | | | |

**ఇర = కల్లు, నీళ్ళు ఈరం = దట్టమైన ఈరసం = కోపం ఇగం = మంచు, చల్లదనం**

# 3వ అంశం

**ఉపాధ్యాయుడు చేయవలసిన పని :** ఈ క్రింది గడిలో ఉన్న నాలుగు అక్షరాలను బోర్డుపై వ్రాయండి. తరువాత మొదటి అక్షరం **'స'** చదవండి. **స్** కు **అ** కలిస్తే స అవుతుంది. **అ** సాధారణంగా హల్లుతో కలిసేటప్పుడు తలకట్టు రూపంలో ఉంటుంది (దీనికి మినహాయింపు **జ ట ణ బ ల**). ఈ తర్కం అభ్యాసకులకు అర్థమయ్యేలా మరి కొన్ని అంశాలు నేర్చుకున్న తరువాత చెప్పండి. ఇదే తర్కాన్ని మిగిలిన మూడు అక్షరాలకు అన్వయించి అభ్యాసకులచేతనే చెప్పించాలి. అలాగే ఈ అక్షరాల (హల్లు) గుర్తులను నేర్పించండి.

## అచ్చు + అచ్చు గుర్తు

**అ ✓**

## ఒత్తు అక్షరాలు (మహా ప్రాణాక్షరాలు) + హల్లు + హల్లు గుర్తు

| | | | |
|---|---|---|---|
| ఖ | ఘ | స<br>ర<br>గ<br>మ | ్స<br>్ర<br>్గ<br>్మ |

**సూచన :1. హల్లు అక్షరాలు నేర్చుకున్న తరువాత వాటి గుర్తులను చెప్పండి. అక్షర సారూప్యతలేని గుర్తులను నేర్పండి.**

**2. ఒత్తు అక్షరాలను కేవలం పరిచయం చేయండి. వాటి ఒత్తులు అక్షరాలనే పోలి ఉంటాయి**

ఇప్పటి వరకు నేర్చుకున్న అక్షరాలతో విద్యార్థులు తమకు తెలిసిన పదాలను చెప్పాలి. ఉపాధ్యాయుడు విద్యార్థుల సామాజిక, సాంస్కృతిక నేపథ్యాన్ని అనుసరించి ఈ అక్షరాలతో ఉండే పదాలను ముందుగా రాసిపెట్టుకోవాలి. విద్యార్థులు చెప్పటానికి ఇబ్బందిపడుతున్నప్పుడు ఆ పదాలను అధ్యాపకుడు విద్యార్థులకు గుర్తు చేయవచ్చు.

**సూచన : వీలున్న చోట 'ం'ను ఉపయోగించి పదాలు తయారు చేయండి.**

**ఉదాహరణకు....**

| | | | | | |
|---|---|---|---|---|---|
| అమ్మ | ఆమ్మ | సమ్మగ | | | |
| మగ్గం | | | | | |
| గస్స | | | | | |
| గ్రర | | | | | |

# 4వ అంశం

**ఉపాధ్యాయుడు చేయవలసిన పని :** ఈ క్రింది అక్షరాలను బోర్డుపై వ్రాయండి. **ఆ** అనే అచ్చు గుర్తు **దీర్ఘం** ‘ ా’. **దీర్ఘం** ‘ ా’ స కు కలిస్తే **సా** అవుతుంది. **దీర్ఘం** ‘ ా’ ర కి కలిస్తే ఏమవుతుందని ఒక్కొక్క విద్యార్థినీ అడిగి **రా** అవుతుందని, **గా** అవుతుందని, **మా** అవుతుందని చెప్పించాలి. అలా ఒక విద్యార్థి చెప్పిన తరువాత అందరితో పలికించాలి. ఇలా ప్రతి సారీ విద్యార్థుల నుంచే గుణింత తర్కాన్ని రాబట్టాలి.

## అచ్చు + అచ్చు గుర్తు

## ఆ  ా

## సా  రా  గా  మా

**ఇద్దరిద్దరు జంటలుగా కూర్చొని ఈ క్రింద గడులలో క్రమం మార్చి ఇచ్చిన అక్షరాలను చదవాలి. అలా అక్షరాలను బాగా గుర్తు పట్టగలిగేవరకు చెయ్యాలి.**

మీకు అందుబాటులో ఉన్న దిన పత్రిక గానీ, వార పత్రిక గానీ మరే ఇతర చదవదగిన పుస్తకమైనా తీసుకుని అక్షరాలను గుర్తుపట్టండి. తరువాత దశలలో పదాలను, వాక్యాలను పైకి చదువుతూ అండర్‌లైన్ చేయండి.

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| రా | సా | మా | గా | రా | గా | మా | సా | రా | మా | | |
| సా | రా | గా | రా | గా | మా | సా | రా | మా | గా | | |

ఇప్పటి వరకు నేర్చుకున్న అక్షరాలతో విద్యార్థులు తమకు తెలిసిన పదాలను చెప్పాలి. ఉపాధ్యాయుడు విద్యార్థుల సామాజిక, సాంస్కృతిక నేపథ్యాన్ని అనుసరించి ఈ అక్షరాలతో ఉండే పదాలను ముందుగా రాసిపెట్టుకోవాలి. విద్యార్థులు చెప్పటానికి ఇబ్బందిపడుతున్నప్పుడు ఆ పదాలను అధ్యాపకుడు విద్యార్థులకు గుర్తు చేయవచ్చు.

**సూచన : వీలున్న చోట ‘ం’ను ఉపయోగించి పదాలు తయారు చేయండి.**

**ఉదాహరణకు....**

| | | | | |
|---|---|---|---|---|
| సారం | సాగ | సామ | సారసం | |
| రాగం | రామ | | | |
| గాసం | గార | గారాం | | |
| మారాం | మాఘ మాసం | | | |

సారసం = తామర, హంస

# 5వ అంశం

**ఉపాధ్యాయుడు చేయవలసిన పని :** ఈ క్రింది అక్షరాలను బోర్డుపై వ్రాయండి. ఇ అనే అచ్చు గుర్తు **గుడి** ‘ ి ’. **గుడి** ‘ ి ’ స కు కలిస్తే సి అవుతుంది. **గుడి** ‘ ి ’ ర కి కలిస్తే ఏమవుతుందని ఒక్కొక్క విద్యార్థినీ అడిగి రి అవుతుందని, గి అవుతుందని, మి అవుతుందని చెప్పించాలి. అలా ఒక విద్యార్థి చెప్పిన తరువాత అందరితో పలికించాలి. ఇలా ప్రతిసారీ విద్యార్థుల నుంచే గుణింత తర్కాన్ని రాబట్టాలి.

## అచ్చు + అచ్చు గుర్తు

## ఇ ి

# సి రి గి మి

ఇద్దరిద్దరు జంటలుగా కూర్చొని ఈ క్రింద గడులలో క్రమం మార్చి ఇచ్చిన అక్షరాలను చదవాలి. అలా అక్షరాలను బాగా గుర్తు పట్టగలిగేవరకు చెయ్యాలి.

మీకు అందుబాటులో ఉన్న దిన పత్రిక గానీ, వార పత్రిక గానీ మరే ఇతర చదవదగిన పుస్తకమైనా తీసుకుని అక్షరాలను గుర్తుపట్టండి. తరువాత దశలలో పదాలను, వాక్యాలను పైకి చదువుతూ అండర్‌లైన్ చేయండి.

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| రి | సి | మి | గి | రి | గి | మి | సి | రి | మి | | |
| సి | రి | గి | రి | గి | మి | సి | రి | మి | గి | | |

ఇప్పటి వరకు నేర్చుకున్న అక్షరాలతో విద్యార్థులు తమకు తెలిసిన పదాలను చెప్పాలి. ఉపాధ్యాయుడు విద్యార్థుల సామాజిక, సాంస్కృతిక నేపథ్యాన్ని అనుసరించి ఈ అక్షరాలతో ఉండే పదాలను ముందుగా రాసిపెట్టుకోవాలి. విద్యార్థులు చెప్పటానికి ఇబ్బందిపడుతున్నప్పుడు ఆ పదాలను అధ్యాపకుడు విద్యార్థులకు గుర్తు చేయవచ్చు.

**సూచన : వీలున్న చోట ‘ం’ ను ఉపయోగించి పదాలు తయారు చేయండి.**

**ఉదాహరణకు....**

| | | | | | |
|---|---|---|---|---|---|
| సిరి | సిగ | సిరా | సిగ్గరి | రాసి | |
| రిమ్మ | రారి | సారి | మరి | | |
| గిరి | మాగి | సాగి | రాగి | | |
| మిస మిస | మింగి | మిసిమి | | | |

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/N+R+Paddhati+Telugu+Vachakam+Varamlo+Telugu](http://kinige.com/book/N+R+Paddhati+Telugu+Vachakam+Varamlo+Telugu)**

* * *